# న్యాయ పూర్తి వివరణ

న్యాయ పరిధి : ఇతరాలు
సెక్షన్ పరిధి : వారసత్వ వ్యవహారాలు
ఉప సెక్షన్ పరిధి : వీలునామా

## సంక్షిప్తంగా న్యాయ సమాచారం

వీలునామా వ్రాయు వ్యక్తి తన ఆస్తిని తన తదనంతరం తన వారలులకు ఏ విధముగా పంచవలెనో తన అభిప్రాయమును వ్రాతమూలకముగా వెలిబుచ్చుటను వీలునామా అందురు
వీలునామా వ్రాయు వ్యక్తికి 'టెస్టేటర్' (వీలునామాదారు) అని, వీలునామా వలన లబ్ధి పొందు వ్యక్తిని 'లబ్ధిదారు' అని అందురు. వీలునామా వ్రాసినతను తన తదనంతరం తాను వ్రాసిన ప్రకారం వీలునామాను అమలు పరుచుటకు ఒక 'ఎగ్జిక్యూటర్‌ని' (వీలునామా అమలుదారు) నియమించవచ్చు.

## విపులంగా న్యాయ వివరాలు

వీలునామాకు ప్రత్యేకమైన ఫారమ్ ఏమీలేదు. ఏ భాషలోనైనా వ్రాయవచ్చు. వీలునామాయందు టెస్టేటర్ యొక్క సంతకం మరియు కనీసం ఇద్దరు సాక్షుల సంతకాలు తప్పక ఉండాలి.
వీలునామా వ్రాయు వ్యక్తి సరియైన మానసికస్థితి కలిగి ఉండాలి. మైనరుకు వీలునామా వ్రాయుటకు అర్హత లేదు, టెస్టేటర్, తన ఇష్టపూర్తిగా వీలునామా వ్రాయవలెను ఎవరి బలవంతము మీద వ్రాయుట లేదని స్పష్టంగా తెలపాలి. టెస్టేటర్, తాను అనుకున్నది సరళమైన భాషలో, అందరికీ అర్థమయ్యే రీతిలో వ్రాయాలి.
వీలునామాకు స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషను అవసరములేదు. ఒక వేళ టెస్టేటర్ తన జీవితకాలములో వీలునామాను రిజిస్ట్రేషను చేయించినచో, వీలునామా యొక్క వాస్తవికత నిర్థాంతమైపోతుంది. రిజిస్ట్రార్ లేదా సబ్-రిజిస్ట్రార్ వద్ద నామమాత్రపు ఫీజు చెల్లించి, టెస్టేటర్ స్వయంగా రిజిస్ట్రేషన్ చేయించవచ్చు. తనతోపాటు సాక్షులను తప్పక తీసుకొని వెళ్ళాలి. టెస్టేటర్ జీవితకాలంలో వీలునామాను ఎన్నిసార్లైనా మార్చవచ్చు లేదా రద్దు చేయవచ్చు.
టెస్టేటర్ మరణాంతరం హక్కుదారులు రిజిస్ట్రార్‌కు దరఖాస్తు చేస్తే, అందరి సమక్షంలో వీలునామా చదవబడుతుంది.

వీలునామా యొక్క వాస్తవికతను రుజువు చేయుటకు, టెస్టేటర్ యొక్క సంతకము మరియు వీలునామా వ్రాయుటకు కావల్సిన అర్హతలు ఉన్నవని రుజువు చేస్తే చాలు. అయితే టెస్టేటర్ తన ఇష్టపూర్తిగా వీలునామా వ్రాయలేదని అనుమానమున్నా, ఆస్తిని పంచిన పద్ధతి అనుమానాస్పదమైనా అట్టి పరిస్థితులు లేవని నిర్ధారించవలసి ఉంటుంది.

వీలునామా వ్రాయకుండా వ్యక్తి మరణించినచో, వారసత్వానికి సంబంధించిన వ్యక్తిగత చట్టాలు వర్తిస్తాయి. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మరియు జైనులకు, హిందూ వారసత్వ చట్టము 1956 వర్తిస్తుంది; ముస్లింలకు, మహ్మదీయ వారసత్వ చట్టము; మరియు, పార్సీ, క్రిస్టియన్లకు భారత వారసత్వ చట్టము, 1925 వర్తిస్తాయి.

## పరిష్కార పద్ధతి

## సెక్షన్ పేరు

సెక్షను 212, 213, భారత వారసత్వ చట్టము, ప్రొబేటు, లెటర్స్ ఆఫ్ ఆడ్మినిష్ట్రేషను దరఖాస్తు గురించి చెపుతున్నవి.

## ఫిర్యాదు ఎవరికి ఇవ్వాలి / ఎక్కడ ఇవ్వాలి ?

వీలునామాలో ఎగ్జిక్యూటర్‌ని పేర్కొన్నచో, అట్టి ఎగ్జిక్యూటర్, లేనిచో లబ్ధి పొందబోవు వ్యక్తి, ప్రొబేటు లేవా లెటర్స్ ఆఫ్ అడ్మినిష్ట్రేషన్ పొందుటకు, జిల్లా జడ్జికి దరఖాస్తు పెట్టుకోవచ్చు. దరఖాస్తు పెట్టాల్సిన జిల్లాలో టెస్టేటర్ యొక్క ఆస్తి పూర్తిగా లేక పాక్షికంగా ఉండాలి

టెస్టేటర్ యొక్క మరణానంతరం 7 రోజుల తర్వాత ప్రొబేటు ( న్యాయస్థాన ముద్రతో వీలునామా ధృవపత్రం), 14 రోజుల తర్వాత లెటర్స్ (ఆస్త నిర్వాహణ పత్రం) ఆఫ్ ఆడ్మినిష్ట్రేషన్ ఇవ్వబడుతుంది.

## కేసు ఫైల్ చేయడం ఎలా ?

ప్రొబేటు లేదా లెటర్స్ ఆవ్ అడ్మినిష్ట్రేషన్ కోసం పెట్టిన దరఖాస్తుతో పాటు ఈ క్రింది వివరాలు ఇవ్వాలి;

1. మరణించిన వ్యక్తి యొక్క వివరాలు మరణించిన తేదీ, అడ్రస్సు, వృత్తి, దరఖాస్తుదారునితో, సంబంధం.
2. ఆసామి వదిలివెళ్ళిన ఆస్తిపాస్తుల వివరాలు, అప్పులు, బాధ్యతలు,

3. ఆసామి యొక్క వారసుల వివరాలు
4. వీలునామా యొక్క అసలు కాపీ, విలునామా ఇంగ్లీషేతర భాషలో ఉంటే, దానియొక్క ఇంగ్లీషు అనువాదం
5. వీలునామా సాక్షుల అఫిడవిట్

ఆసామి యొక్క వారసులు, బంధువులనుండి అంగీకారము పొందలేకపోతే, కోర్టులో హాజరు కమ్మని కోర్టునోటీసు వారికి పంపాలి. 14 రోజుల్లోగా నోటీసు అందిన వారసులు, బంధువులు, వారి యొక్క అభ్యంతరములను కోర్టులో ఫైల్ చేయాలి. చేయకపోతే వారు అంగీకరించునట్లే కోర్టువారు భావిస్తారు. వాళ్ళు కేవియట్ ఫైల్ చేస్తే ( తనకు చెప్పకుండా ఉత్తర్వులివ్వరాదని ముందు హెచ్చరిక), సివిల్ ప్రొసీజర్ కోడ్ ప్రకారం దావాను పోరాడాల్సివస్తుంది. కోర్టువారు సాక్ష్యాలన్నీ పరిశీలించి, ఇరుపక్షాల వారి హక్కులను నిర్ణయిస్తుంది.

## తరువాత

ఎగ్జిక్యూటర్ / అడ్మినిస్ట్రేటర్ అన్ని విషయాలలో టెస్టేటర్ యొక్క ప్రతినిధిగా వ్యవహరిస్తారు. టెస్టేటర్ యొక్క న్యాయపరమైన విషయాలలో అప్పులు తీర్చటం బాకీలు వసూలు చేసుకోవటం, అతని అంత్యక్రియలకై ఖర్చు చేయటం మొదలైన విషయాలలో ప్రతినిధిగా వ్యవహరిస్తారు. టెస్టేటర్ పేరుమీదున్న అప్పులు, బాధ్యతలు అన్నీ తీర్చిన తర్వాత, ఎగ్జిక్యూటర్/ అడ్మినిస్ట్రేటర్, మిగిలిన ఆస్తిని వారసులకు పంచివేయాలి.

## ప్రత్యామ్నాయ పరిష్కారం

1. న్యాయ సేవా అధికార సంస్థను ఆశ్రయించవచ్చు.
2. లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు.